విశాలాంధ్ర స్టాలిన్ స్మృతి సంచిక

ప్రపంచప్రజల హృదయాంకితుడైన మహామేధావి, యుగకర్త స్టాలిన్!

మానవజాతి మధ్యనుగల కృత్రిమ విభేదాలను పెట్టుబడిదారీ నాగరికత సృష్టించిన త్రికంకు స్వర్గాన్ని రూపుమాపి నూత్న సంస్కృతిని, నూత్న మానవ నాగరికతను సృష్టించిన ప్రపంచ పీడిత ప్రజలనాయకుడు స్టాలిన్‌ను గురించి సుప్రసిద్ధ నవలా రచయిత ఎహిరన్‌బర్గ్ రచించిన ఈ వ్యాసాన్ని ఈ దిగువ ప్రచురిస్తున్నాము.

ఇల్యా ఎహిరన్‌బర్గ్

విదేశాలలో వున్నప్పుడు, అక్కడ కనిపించిన వస్తు సముదాయమంతా అపరిచితంగానే కనిపించసాగింది. అంతా క్రొత్త; పరిచయం కల వస్తువేదీగోచరించలేదు. స్వీడిష్‌నగరం కెహూనాలో నాకే అనుభవంకలిగింది. నగరంలోగల ఒక భవనంలోనికి ప్రవేశించాను. గోడమీద పరిచయస్థుడు కాదు; అప్పుని చిత్తరువు కనిపించింది. క్రొత్తగా వింతగా వున్న ఈ వాతావరణంలో ఒకఅవ్యక్తు ఎదురుగాకనిపించి పలకరించినట్లయింది. చిత్తరువుకేసి చూశాను, స్టాలిన్!" పొడుగాటి కోటువేసుకుని స్టాలిన్ నడిచి ఎక్కడకో వెడుతున్నట్లు వుందా ఫోటో, నా ప్రక్కనే మైనర్సయూనియన్ కార్యదర్శి వున్నాడు. అతను నవ్వుతూ "స్టాలిన్ ఫోటో" అన్నాడు.

స్టాలిన్ అనే ఈ పేరు మాడ్రిడ్ నగరంలో యువకులు, పెద్దలు, మహిళలు వీధులలో మార్చుతూ వెడుతున్నపుడు విన్నాను. ఈ పేరును ఉచ్చరిస్తూ జపిస్తూ వారంతా యుద్ధరంగంలో విజయం సాధించేటందుకు మార్చ్‌అవుతున్నారు! అప్పుడూ ఈ పేరే విన్నాను.

మా అందరిమధ్య స్టాలిన్

ఆల్బేనియా అడవుల అవతల చిన్న చిన్న పల్లెలలో ప్రజలు ఈ మాటను పలకడం విన్నాను. రైతులు తమహత్తు భావాలలో మాట్లాడు కుంటున్నారు. ఆ భ్రామ నాకురాదు. వారి ప్రసంగం ఏమిటో నాకవగాహన కాలేదు; కాని ఒక్కమాట మాత్రం స్పష్టంగా అర్థమయింది. "స్టాలిన్"! గతించిన యుద్ధములో తమఅనుభవాలను, సుఖాలను, విజయాలను ఒకరికొకరు చెప్పుకుంటున్నట్లుంది. వారు స్టాలిన్ గురించి ఎంతో పరిచయమున్నట్లు ప్రసంగించుకుంటున్నారు. పొడుగాటి కోటు భోడుక్కుని ఎక్కడికో నడిచి వెడుతున్నట్లు కనిపించే స్టాలిన్; నాకు మిసిసిపీ నదిని ఆనుకునివున్న పల్లెలలో నీగ్రోమాటలలో కూడా వినిపించాడు. నేను నీగ్రోల యింటికి వెళ్ళాను. ఇల్లు ఏమంత చెప్పుకోతగ్గదిగా లేదు. గోడల మీద బొమ్మలు, అద్దాలు, ఏమీ కనపడలేదు. అలంకరణ శూన్యం. కాని గోడకు ఒక మూల ఒక ఫోటో వుంది. "ఈయన స్టాలిన్" అంటూ నీగ్రో స్నేహితుడు నా దగ్గరకు వచ్చాడు. స్టాలిన్ అన్నమాట అందరి పెదవుల మీదను నాట్యమాడుతున్నది అందరి చెవులలోను ప్రతిధ్వనిస్తున్నది. ఎల్లరి హృదయాలలోను ముద్రాంకితమైనది. లోకంలో చెడుతలంపులుగల మానవులు సృష్టించిన అడ్డుగోడలను ఈ పేరు చెరిపివేస్తున్నది. మనిషికీమనిషికీ మధ్య కట్టుకున్న గడులను, విభేదాల సరిహద్దులను ఈ నామధేయం కడిపివేస్తున్నది. గ్రీసులో నే నున్నపుడు "కావల్లా" లోని కార్మికులు సమ్మె చేస్తున్నారు. పోలీసులు కార్మికులపై కాల్పులు సాగించారు. నగరంలో నాలుగు వీధుల మధ్యవున్న ఒక పాత మార్బుల్ దిమ్మపై నాకు కొన్ని అక్షరాలు కనిపించాయి. "మామధ్య స్టాలిన్ వున్నాడు." ఈ మాటలను పోలీసుల కాల్పులలో చనిపోయిన ఒక పేద కార్మికుని భార్య వ్రాసింది!

కార్మికుల కష్టసుఖాలలో స్టాలిన్.

మరొకదేశంలో ఇంకో సమ్మె. గనులలో పనిచేసే కాంపోడొకడు నన్ను తన గుడిసెలోనికి ఆహ్వానించాడు. అతనితో కబుర్లాడుతూ వున్నాడు. ఇల్లంతా పాడుగా వుంది. పేదతనం ఒక న్యాధిలా వ్యాపించినదా అన్నంత భీకరాకారంగా వుంది. మీకేమైనా యిద్దామంటే నా దగ్గిరేమీ లేదు. కాని నా గృహంమాత్రం ఆనందంగా వుంది." అన్నాడు. గోడలవైపు అతను చూపు సారించాడు. ఒక గోడమీద రెండు చిన్నబొమ్మలు అంటించి వున్నాయి. ఏదో పత్రికలో చింపిన బొమ్మలవలె వున్నాయి. "బొమ్మల క్రింద నేను వారిపేర్లువ్రాశాను; వ్రాయడంలో తప్పులుండవచ్చును. కాని అలా వ్రాయడం మొక ఆనందం!" అన్నాడు. ఆ కార్మికుడుకి సుత్తిపట్టుకుని, పనిచేయడం తప్ప కలం పట్టుకుని వ్రాయడం చేతకాదు. ఆ బొమ్మల క్రింద వంకర టింకర అక్షరాలతో "వి. లెనిన్; జె. స్టాలిన్" అనే పేర్లు వ్రాయబడి వున్నాయి. స్టాలిన్ పేరు ఇక్కడకు కూడా, ఏదేశపుటాలలోను గుర్తింపబడని ఈ ప్రదేశాలకు కూడా వినిపిస్తోంది. పని భారంతో జీవిత ఒడుదుడుకులతో కృంగిపోతున్న ఈ కార్మికుల గృహాలలో, హృదయాలలో స్టాలిన్ ప్రతిష్ఠింపబడి వున్నాడు. వారి కష్ట సుఖాలలో తనూ పాల్గొంటూ, కలబరాలతో నిండిపోయాయి ఈ దారులన్నిటిలోనూ పురోగమిస్తున్న సైనికులవెంట స్టాలిన్ దైత్రయాత్ర సాగించాడు. వారివెంట వారి కష్ట సుఖాలలో, సుఖ దుఃఖాదులలో తనూ పయనించాడు సోల్జర్లు మార్చు పుకూ గీతికలను పాడుతూ వుంటే తనూ తనగొంతును కలిపాడు. వారు కన్నీటితో మౌనంగా కూర్చున్నపుడు ఆయన నిశ్శబ్దంగా వారితో పాటు కూర్చున్నాడు.

తుపాకులుఎత్తి వారు గురిచూస్తున్నపుడు వారివెంట మహోద్రేకంతో నిలబడ్డాడు. మేరువు పర్వతంవలెవారికి ధైర్యం, సాహసం, ప్రసాదించాడు. ట్రేన్చ్‌అడవులలో దేశరక్షణకైపొంచి వున్న గెరిల్లా యోధులతో ఆయన వున్నాడు ఆగెరిల్లా దళంలోని ఒక యువతిని, గెస్టాపోలు పట్టుకున్నారు; పట్టుకుని ప్రశ్నించారు. "ఎవరు పంపిస్తే ఇక్కడకు వచ్చావ్? నీగెరిల్లా దళంలో ఎవరెవరున్నారు?" ఈగద్దింపులు కాబిడ చలించలేదు. "స్టాలిన్! స్టాలిన్! స్టాలిన్!

సామాన్య సైనికునిపలె స్టాలిన్

స్టాలిన్ ఫ్రెంచి దేశభక్తులతో వున్నాడు. వారు లిమోసిన్ ప్రాంతాన్ని విముక్తిచేస్తున్నారు. స్లోవేకియా గెరిల్లాలతో స్టాలిన్ కూడా ఆ నగరం ప్రవేశించాడు. మహాసైన్యానికి ఆయన సైన్యాధిపతి. విజయం పడసేటంతుకై అనువైన ప్రణాళికను, వ్యూహాన్ని ఆయనే రచించాడు. వ్యూహంలో అనుసరింపదగిన ప్రతి చిన్న ఎత్తుగడను, ఆయన సూచించాడు. దేశపటాలను ఆయన నేత్రాలు పరీక్షించాయి. పరిశీలించాయి. కొలిచేయి. ఆయన సైన్యాధిపతి అవుతూనే సామాన్య సైనికుడు; సైనికులు పయనించేమార్గాల దూరాన్ని ఆయన సాదాలు కొలిచాయి. సామాన్య సైనికులవలెనే ఆయన కష్టాల కోర్చాడు. వారితోనే విజయాన్ని సాధించాడు. వారివలెనే విజయం చేపట్టాడు!

ఇటీవలెనే, నేను గోము నుంచి నగరాన్ని సందర్శించాను. లక్షలాది గోమను ప్రజలు ప్రపంచశాంతిని అభిలషిస్తూ, వారి శాంతిబాంధవ్యం ప్రకటించారు. బహిరంగప్రదేశంలో ఒకపోట ప్రజలు సభలు జరుపుకొంటున్నారు. ఉపన్యాసకులు వివిధ భాషలలో ప్రసంగిస్తున్నారు. చీకటి పడుతున్నది. సభకు హాజరైన కార్మికులు స్టాలిన్ పేరు పదేపదే పలుకుతూ, ప్రపంచ శాంతి సుస్థిరమౌతుందని ఆశతో జయజయ ధ్వానాలు చేశారు. మాస్కోకు అవతల ప్రపంచమంతా కోట్లకొలది శ్రామికులు, ప్రజలు ఎవరిని తమ స్నేహితునిగా, బంధువుగా, నాయకునిగా భావిస్తున్నారో, ఎవరిపై తమ విశ్వాసాన్ని నిక్షేపించారో, ఎవరి హృదయభావాలు తమ కత్యంత ప్రియతమములుగా భావిస్తున్నారో, ఆ స్టాలిన్‌నుగురించి ఎంతైనావ్రాయవచ్చు గోర్కీ ఈ విషయాన్నే వ్రాశాడు బార్బస్ ఈ సంగతినే చెప్పాడు. మానవునికి 'సికీది ప్రధానమనే' ప్రశ్న లడిగినంతనే "అన్నం, గాలి, వెలుతురు" అనిజవాబిస్తాడు. అన్నిటికన్న అత్యంత ప్రధానమైనది అతనిపైగల విశ్వాసం. తను నమ్మినదానిలో అచంచలవిశ్వాసం తనవమ్మకం నిజమైనదనే విశ్వాసం అవిశ్వాసం అతనిజీవితానికిచుక్కాని. ప్రయోజనం. ఈవిశ్వాసమే అతనిహృదయానికి కవచకుండలాల శక్తిని ప్రసాదిస్తుంది! వోల్గానదీ ప్రాంతాలలో నివసించే హేంగారి, లక్షలాది ప్రజలు, గంగా, లోయిల్, ఎమెజాన్ ప్రాంత కోట్లాది ప్రజలు తమ విశ్వాసాలను, నమ్మకాలను స్టాలిన్‌చెంత దాచివుంచారు. ఫ్రెంచి కమ్యూనిస్టుటీర్ రెజెర్రీని గెస్టాపోలు బంధించారు, ఆ సంఘటన నాకపుడు జ్ఞప్తికి వస్తున్నది. ఆయనను విచ్రిహింసలకు గురిచేసి, మరణశిక్ష విధించారు. ఉరిపీర మెక్కేముందు ఆ వీరయోధుడు తన మరణం గురించి, భార్యాపిల్లలను గురించి, ఒక లేఖ భార్యకు వ్రాశాడు. వ్రాస్తూ ఈ విషయాన్ని కూడా లేఖలో పేర్కొన్నాడు. "స్టాలిన్ నన్ను మానవునిగా మార్చాడు; ఫ్రెంచిమానవునిగ చేశాడు. కమ్యూనిస్టు వీరుగానితయారుచేశాడు!" ఇదేవిధంగా నాజీలకు పట్టుబడి, మరణశిక్ష విధించబడిన ఆండ్రీ డెల్మాస్ ఇక ఒక గంటకు ఉరితీయబడతాడనగా "ఇక నామరణం కొన్ని నిముషాలలో వుంది; ఈ ఆభిరక్షణాలలో నామనోవేదనల్లా, స్టాలిన్ ఎలాగున్నాడనే!"

వర్ధిల్లు స్టాలిన్

మరి ఒక విచిత్ర విషాద సన్నివేశం నా మనసులో మెదులుతోంది. ఆ సన్నివేశం తలచుకున్న పుడల్లా శరీరం పులకరిస్తున్నది! ఆవేశంతో కట్టుకున్న బట్టలు కాలిపోతున్నవా అనిపిస్తున్నది; హిట్లర్ సైనికులు ఫ్రెంచి దేశభక్తుడు హాల్ కాంఫిన్‌ను ఎరెస్టుచేశారు. అతని అరెస్టువార్త తెలిసి దళంలోని ఒక సభ్యుడన్నాడు. "హాల్‌ను పట్టుకోగల్గారు. ఇక మనవందరి పేర్లు ఊనికి నాజీలకు తెలిసిపోతుందేమో! హాల్‌కు మన అందరి అడ్రసులు తెలుసు. అతన్ని యమయాతనలు పెడతారు. ఇక్కడ స్థానాలు మార్చివేద్దాం," అంటూ ఎన్నాళ్ళో జరగకుండ. ఎన్ని బాధలు పెట్టినా; ఏమితిప్పులుపడినా; అతను పెదవి విప్పడు!" అన్నారు మిగిలిన దళ సభ్యులు అనుకున్నట్లుగానే హాల్ పెదవి విప్పలేదు; పెదవుల రక్తం చిమ్మినా, పెదవులు పగిలినా, నోటంటి రక్తం కారినా, నోటంటు, పెదవుల వెంట ఒకమాట పైకి జారలేదు! కాని ఒకసారి అతను అరిచాడు; అతని పెదవులు పలికాయి; అతని నొంగు ప్రతిధ్వనించింది! "హాల్ ను ఉరికొయ్యముందు నిలబెట్టారు. ఉరితీస్తున్నారు; హాల్ పెదవులు పలికాయి. "ఫ్రాన్స్ చిరంజీవియగుగాక! కమ్యూనిస్టులు చిరంజీవులౌగాక! వర్ధిల్లుస్టాలిన్! వర్ధిల్ స్టాలిన్!"

ఎర్రనెర్రస్తృతవది మట్టికానుక

స్టాలిన్ 70 వ జన్మదిన సమయంలో ప్రపంచ నలుమూలలనుండి దేశదేశాలనుండి, అనేక కానుకలు, సమర్పింపబడ్డాయి. అల్లికపనులు, చిత్తరువులు, పుస్తకాలు, వ్రాతప్రతులు, దంతపు బొమ్మలు అనేకంగా వచ్చిపడుతున్నవి. ఈ కానుకలలోనికల్లా విస్మయము గొలిపే కానుక, ఒకదంతపు పెట్టెలో యింత మన్ను వేసివుంది! ఆ మట్టి రక్తంతోతడిసి ఎర్రగా తడిగా వుంది. మాంట్‌వెలారిన్ వద్ద దేశభక్తులను, దురాక్రమణదారులు తుపాకులతో కాల్చి చంపారు! కాల్చి చంపబడిన ఆదేశభక్తుల నెత్తురుతో "తడిసిన నేల" స్టాలిన్‌కు కానుకగా పంపబడింది!

నెరూడాకవి ఆత్మధైర్యం

జీవితం సంకీర్ణమైంది కష్టభూయిష్టమైనది. ఒక్కొక్కప్పుడు దుఃఖం, హేమంతఋతువులోని మంచువలె మానవ హృదయాన్ని కప్పివేస్తుంది. పాబ్లోనెరూడా గొప్పకవి, మహావ్యక్తి, వీరుడు. ఆయనను వెదిరించాలని, దేశద్రోహులు చేసిన ప్రయత్నాలన్నీ వ్యర్థమైనాయి. అమెరికన్ ఏజంటు, దేశద్రోహి లిడెల్లా ఆయనను వేధింపసాగేడు. కాని దేశద్రోహుల యత్నాలన్నీ పాబ్లోనెరూడా కాలిబూట్ల మడమలక్రింద పరాజితమైనాయి. ఒకనాటి-చీకటిరాత్రి దక్షిణ చిలీలోని ఒక పట్టణ వీధులలో నెరూడా నడిచి వెడుతున్నాడు. నిశ్శబ్దంగావున్న ఆ వాతావరణంలో అంటార్కిటిక్ నుంచి గాలి పెద్ద గొడ చేస్తూ వీచింది. గాలులకు నగరవీధులలోని ఇంటి కిటికీలు దబదబ ధ్వనిచేస్తున్నవి. భయంకరంగావున్న ఆ రాత్రినిగురించి, తనదేశాన్ని శత్రువులకు పణంబెట్టే ద్రోహులను గురించి బహుశా, మహాకవి నెరూడా ఆలోచిస్తూ నడిచి వెడుతున్నట్లున్నది! అతని ఆలోచనల మధ్య ఈ పద్యం జ్ఞాపకం వచ్చింది.

స్టాలిన్

సుబ్బారావు

జోహార్
జోహార్
ఓ శాంతిదాత
ఓ కాంతిరేఖ!
జోహార్
జోహార్
సమధర్మం స్థాపించను
నవజీవన గతిచూడను,
సర్వశక్తు లొడ్డినట్టి
సామ్యవాదనేత!
అరుణఛాయ అవనిపైన
ప్రసరించిన ప్రతిచోట,
స్వాతంత్ర్యం రూపించిన
శ్రామిక జననేత
అణగారిన ఆర్తులను
అంధకార మావరించె,
సమసిపోదు నీదుశక్తి
సామ్యవాదనేత!
శ్రమజీవులశక్తిలోను
శాంతిగోరు మోముసందు,
నీరూపున జూపినట్టి
కార్మికజననేత!
జోహార్
జోహార్
ఓ శాంతిదాత
ఓ కాంతిరేఖ!
జోహార్
జోహార్
జోహార్...

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ 19 వ మహాసభలో కామ్రేడ్ స్టాలిన్ ఉపన్యసిస్తున్న దృశ్యం



టున్నాడు. స్టాలిన్ ప్రపంచమంతటా కనిపిస్తున్నాడు. ప్రాచీన నగరమైన పెకింగ్‌ను విముక్తి చేస్తున్నపుడు చీనాయువకుల గొంతునుండి ఆ పేరు వినవచ్చింది. దుర్భరంగాశైలుకొట్లలో పడి మూలుగుతున్న భారతీయుల హృదయాలలో స్నేహ పూర్వకంగా స్టాలిన్! రెండవ ప్రపంచయుద్ధానికి కొన్ని సంవత్సరాలుముందు వార్సాలో వున్నాను. అక్కడ నాకొక మహిళ పరిచయం చేయబడింది. ఆమె కూతురు అప్పుడు జైలులో నిర్బంధింపబడివుంది. తన కూతురు నిర్బంధింపబడి వున్నదనే సంగతి వాకు తెలుసును. ఆమె ఆ సాయంకాలమల్లా ఏమీ మాట్లాడక మౌనంగా వుంది.

నా దగ్గరకు వచ్చి నెమ్మదిగా "నా కూతురు జనీనాను నాలుగు నెలలై జైలులోపెట్టారు. దానిదగ్గర ఒకచిన్న నోట్‌బుక్కు దొరికింది. అందులోజనీనా, స్టాలిన్ వ్యాసాన్ని ఎత్తిరాసుకుంది!" ఈ సంభాషణ అయినాక, మేమిద్దరం చిరకాల స్నేహితులకు నుల్లే చూశాడుకున్నాం. జైలునుంచి ఆమె కూతురు వ్రాసిన ఒక లేఖ నాకు చూపించింది. "అమ్మా! నన్ను లాంగదీద్దామని నాళ్లు ఏది పడితే అది చేయవచ్చును. కాని నన్ను మాత్రం ఏది పడితే అది చేయించడం వాళ్ళ తరం కాదు."

ఎవరువున్నారా? "స్టాలిన్!"

సోల్జర్‌కోటు తొడుకున్న స్టాలిన్ ప్రపంచ మూలలకు పయనించాడు. ప్రపంచ ప్రజల హృదయాలలో ఎంతటి నైతిక స్థైర్యాన్ని పురికొల్పాడు! ఎంతటి మహత్తర ఆత్మశక్తిని ప్రసాదించాడు! సార్మేలెస్ స్టాలిరస్యాయుక్రేనియా, విధానియా, యూరత్, రష్యా మొదలైన మహానగర ప్రాంతాలు, మార్గాలు గత యుద్ధంలో బాంబులతో, మంటలతో, తుపాకీగుళ్లతో, నెత్తురుతో, కలబరాలతో నిండిపోయాయి ఈ దారులన్నిటిలోనూ పురోగమిస్తున్న సైనికులవెంట స్టాలిన్ దైత్రయాత్ర సాగించాడు. వారివెంట వారి కష్ట సుఖాలలో, సుఖ దుఃఖాదులలో తనూ పయనించాడు సోల్జర్లు మార్చు పుకూ గీతికలను పాడుతూ వుంటే తనూ తనగొంతును కలిపాడు. వారు కన్నీటితో మౌనంగా కూర్చున్నపుడు ఆయన నిశ్శబ్దంగా వారితో పాటు కూర్చున్నాడు.

తుపాకులుఎత్తి వారు గురిచూస్తున్నపుడు వారివెంట మహోద్రేకంతో నిలబడ్డాడు. మేరువు పర్వతంవలెవారికి ధైర్యం, సాహసం, ప్రసాదించాడు. ట్రేన్చ్‌అడవులలో దేశరక్షణకైపొంచి వున్న గెరిల్లా యోధులతో ఆయన వున్నాడు ఆగెరిల్లా దళంలోని ఒక యువతిని, గెస్టాపోలు పట్టుకున్నారు; పట్టుకుని ప్రశ్నించారు. "ఎవరు పంపిస్తే ఇక్కడకు వచ్చావ్? నీగెరిల్లా దళంలో ఎవరెవరున్నారు?" ఈగద్దింపులు కాబిడ చలించలేదు. "స్టాలిన్! స్టాలిన్! స్టాలిన్!

సామాన్య సైనికునిపలె స్టాలిన్

స్టాలిన్ ఫ్రెంచి దేశభక్తులతో వున్నాడు. వారు లిమోసిన్ ప్రాంతాన్ని విముక్తిచేస్తున్నారు. స్లోవేకియా గెరిల్లాలతో స్టాలిన్ కూడా ఆ నగరం ప్రవేశించాడు. మహాసైన్యానికి ఆయన సైన్యాధిపతి. విజయం పడసేటంతుకై అనువైన ప్రణాళికను, వ్యూహాన్ని ఆయనే రచించాడు. వ్యూహంలో అనుసరింపదగిన ప్రతి చిన్న ఎత్తుగడను, ఆయన సూచించాడు. దేశపటాలను ఆయన నేత్రాలు పరీక్షించాయి. పరిశీలించాయి. కొలిచేయి. ఆయన సైన్యాధిపతి అవుతూనే సామాన్య సైనికుడు; సైనికులు పయనించేమార్గాల దూరాన్ని ఆయన సాదాలు కొలిచాయి. సామాన్య సైనికులవలెనే ఆయన కష్టాల కోర్చాడు. వారితోనే విజయాన్ని సాధించాడు. వారివలెనే విజయం చేపట్టాడు!

ఇటీవలెనే, నేను గోము నుంచి నగరాన్ని సందర్శించాను. లక్షలాది గోమను ప్రజలు ప్రపంచశాంతిని అభిలషిస్తూ, వారి శాంతిబాంధవ్యం ప్రకటించారు. బహిరంగప్రదేశంలో ఒకపోట ప్రజలు సభలు జరుపుకొంటున్నారు. ఉపన్యాసకులు వివిధ భాషలలో ప్రసంగిస్తున్నారు. చీకటి పడుతున్నది. సభకు హాజరైన కార్మికులు స్టాలిన్ పేరు పదేపదే పలుకుతూ, ప్రపంచ శాంతి సుస్థిరమౌతుందని ఆశతో జయజయ ధ్వానాలు చేశారు. మాస్కోకు అవతల ప్రపంచమంతా కోట్లకొలది శ్రామికులు, ప్రజలు ఎవరిని తమ స్నేహితునిగా, బంధువుగా, నాయకునిగా భావిస్తున్నారో, ఎవరిపై తమ విశ్వాసాన్ని నిక్షేపించారో, ఎవరి హృదయభావాలు తమ కత్యంత ప్రియతమములుగా భావిస్తున్నారో, ఆ స్టాలిన్‌నుగురించి ఎంతైనావ్రాయవచ్చు గోర్కీ ఈ విషయాన్నే వ్రాశాడు బార్బస్ ఈ సంగతినే చెప్పాడు. మానవునికి 'సికీది ప్రధానమనే' ప్రశ్న లడిగినంతనే "అన్నం, గాలి, వెలుతురు" అనిజవాబిస్తాడు. అన్నిటికన్న అత్యంత ప్రధానమైనది అతనిపైగల విశ్వాసం. తను నమ్మినదానిలో అచంచలవిశ్వాసం తనవమ్మకం నిజమైనదనే విశ్వాసం అవిశ్వాసం అతనిజీవితానికిచుక్కాని. ప్రయోజనం. ఈవిశ్వాసమే అతనిహృదయానికి కవచకుండలాల శక్తిని ప్రసాదిస్తుంది! వోల్గానదీ ప్రాంతాలలో నివసించే హేంగారి, లక్షలాది ప్రజలు, గంగా, లోయిల్, ఎమెజాన్ ప్రాంత కోట్లాది ప్రజలు తమ విశ్వాసాలను, నమ్మకాలను స్టాలిన్‌చెంత దాచివుంచారు. ఫ్రెంచి కమ్యూనిస్టుటీర్ రెజెర్రీని గెస్టాపోలు బంధించారు, ఆ సంఘటన నాకపుడు జ్ఞప్తికి వస్తున్నది. ఆయనను విచ్రిహింసలకు గురిచేసి, మరణశిక్ష విధించారు. ఉరిపీర మెక్కేముందు ఆ వీరయోధుడు తన మరణం గురించి, భార్యాపిల్లలను గురించి, ఒక లేఖ భార్యకు వ్రాశాడు. వ్రాస్తూ ఈ విషయాన్ని కూడా లేఖలో పేర్కొన్నాడు. "స్టాలిన్ నన్ను మానవునిగా మార్చాడు; ఫ్రెంచిమానవునిగ చేశాడు. కమ్యూనిస్టు వీరుగానితయారుచేశాడు!" ఇదేవిధంగా నాజీలకు పట్టుబడి, మరణశిక్ష విధించబడిన ఆండ్రీ డెల్మాస్ ఇక ఒక గంటకు ఉరితీయబడతాడనగా "ఇక నామరణం కొన్ని నిముషాలలో వుంది; ఈ ఆభిరక్షణాలలో నామనోవేదనల్లా, స్టాలిన్ ఎలాగున్నాడనే!"

వర్ధిల్లు స్టాలిన్

మరి ఒక విచిత్ర విషాద సన్నివేశం నా మనసులో మెదులుతోంది. ఆ సన్నివేశం తలచుకున్న పుడల్లా శరీరం పులకరిస్తున్నది! ఆవేశంతో కట్టుకున్న బట్టలు కాలిపోతున్నవా అనిపిస్తున్నది; హిట్లర్ సైనికులు ఫ్రెంచి దేశభక్తుడు హాల్ కాంఫిన్‌ను ఎరెస్టుచేశారు. అతని అరెస్టువార్త తెలిసి దళంలోని ఒక సభ్యుడన్నాడు. "హాల్‌ను పట్టుకోగల్గారు. ఇక మనవందరి పేర్లు ఊనికి నాజీలకు తెలిసిపోతుందేమో! హాల్‌కు మన అందరి అడ్రసులు తెలుసు. అతన్ని యమయాతనలు పెడతారు. ఇక్కడ స్థానాలు మార్చివేద్దాం," అంటూ ఎన్నాళ్ళో జరగకుండ. ఎన్ని బాధలు పెట్టినా; ఏమితిప్పులుపడినా; అతను పెదవి విప్పడు!" అన్నారు మిగిలిన దళ సభ్యులు అనుకున్నట్లుగానే హాల్ పెదవి విప్పలేదు; పెదవుల రక్తం చిమ్మినా, పెదవులు పగిలినా, నోటంటి రక్తం కారినా, నోటంటు, పెదవుల వెంట ఒకమాట పైకి జారలేదు! కాని ఒకసారి అతను అరిచాడు; అతని పెదవులు పలికాయి; అతని నొంగు ప్రతిధ్వనించింది! "హాల్ ను ఉరికొయ్యముందు నిలబెట్టారు. ఉరితీస్తున్నారు; హాల్ పెదవులు పలికాయి. "ఫ్రాన్స్ చిరంజీవియగుగాక! కమ్యూనిస్టులు చిరంజీవులౌగాక! వర్ధిల్లుస్టాలిన్! వర్ధిల్ స్టాలిన్!"

"ఏ నగర వీధులలో
ఏ వీధులిళ్ళలో
ఏ గడుల మధ్యనో
ఎవరువసిస్తున్నారె
వరు నివసిస్తున్నారు?
ఇంత భీకర తిమిర
వెతలు గొల్పే రాత్రి,
ఎవరిగడుల కన్నులకాంతి?
నించునోనింగి, నిండుప్రశాంతి!"

ఆయనకు తెలుసును; మాస్కోలోని, క్రెమ్లిన్ భవనంలో; మూడు గదులలో నివసిస్తున్న స్టాలిన్ కన్నుల కాంతేనని! ఆ గదుల వెలుగు తను నడిచే బాటలపై పరచిన చీకటిని తరిమివేయగలదనే ఆయన విశ్వాసం. కొండెత్తి పూదేడు. ఈ యుద్ధంలో గుంది విజయం తనదేనే ఆత్మస్థైర్యం జనించింది.

మీరు స్టాలిన్ దళ సైనికులు!

అంకారాలు మీకూలోని 25 వ బ్రిగేడ్‌తో నేనూ వెళ్ళాను. ప్రజాసైన్యాలోని 3 వ బ్రిగేడ్ స్టాలిన్ దళమని పేరు; ఇందులోని సైనికులంతా గని కార్మికులు. వారికి మంచి రైఫిళ్లు లేవు. వారి నెదిర్చే ఫ్రాంకో సైన్యానికి ఆధునిక యుద్ధసాయుధాలున్నవి. ఫ్రాంకో సైన్యం, ఈ దళానికి ఎదురయింది. కమాండర్ కాంపోయితనదళానికి హెచ్చరించాడు: "కామ్రేడ్స్! జ్ఞాపకం వుంచుకోండి! మీరు స్టాలిన్ బెటాలియన్ అనే మాట విస్మరించకండి!" దళాధిపతి కాంపోయి యుద్ధంలో విశాసుడయ్యాడు. కాని దళం మాత్రం పురోగమించింది. ప్రజాసైన్యాలు చిమోనాను విముక్తిచేశాయి.

ఎవరు మరువగలరు!

ఎవరు మర్చిపోగలరు? ఆ నాటి సన్నివేశం! ఎవరు విస్మరించగలరు? ఆనాటి సమావేశం! జూలైలో స్టాలిన్, సోవియట్ ప్రజల నుద్దేశించి పలికిన పలుకులు ఎవరు మరుస్తారు! ఆరోజులు రష్యాదేశ చరిత్రను అటో ఇటో మార్చివేయగలిగిన రోజులు. ఈనాడు తీరికగా గత యుద్ధంలో జరిగిన యుద్ధాలను, వ్యూహాలను వాటి రహస్యాలను తెలుసుకుంటుకు తర్కిస్తూ కూర్చున్న అమెరికన్ యుద్ధ నిపుణుల కందని, వ్యూహాలవి! స్టాలిన్ రచించిన యుద్ధ వ్యూహాలు! 1940 లో జరిగిన యుద్ధ సంఘటనల ఆంతర్యం సోవియట్ ప్రజలకెంత పటుత్వం ఎలావచ్చిందో ఆవగాహనకాక అమెరికన్‌లు ఆశ్చర్యపడుతున్నారు. బెర్లిన్ నగరం వైపునకు సోవియట్ సైనికులు ఎలా పురోగమించగలిగారో అమెరికన్‌లకు అర్థం కావచ్చును; కాని మాస్కో మహానగాన్ని సోవియట్ సైనికులు, యోధులు ఎలా రక్షించుకో గల్గారో వారికి అర్థం కాదు. వారి ఊహలలో యుద్ధం అంటే కేవలం కొన్ని అంచనాల కూడికల మొత్తం. యుద్ధ శకటాలు, విమానాలు, నావలు, లారీలు, మెషిన్‌గన్‌లు ఇవే వారి పలవరింత. వీటినన్నిటినీ మించిన వీటి మొత్తం శక్తి సంతటినీ కూడగా ఎన్నో రెట్లు హెచ్చిన ఒక మహత్తర శక్తి సోవియట్ పౌరులకు వున్నదని వారికి తెలియదు. అమహత్తర శక్తి సోవియట్ ప్రజల అచంచల దీక్ష, విశ్వాసం; సోవియట్ ప్రజల మనోవాంఛల, ఆత్మవిశ్వాస, మనో స్థైర్యాలను వ్యక్తీకరణ కావించినది స్టాలిన్!

1941 నవంబరులో జరిగిన సైనిక విన్యాసం ఎంతో గొప్పది. అదే విజయానికి నాంది. ఆనాడే ప్రతీ సైనికునకూ తెలుసును; తమకు విజయం తప్పదని! శత్రువు పరాజితుడు కాక తప్పదని! స్టాలిన్ అందరివంటి మనిషే; యోధుడు కాదు. ఆయన ప్రజల కళ్ళ సన్నిహితుడు. సైనికుల ఎడబాటులో ఆయన బాధపడ్డాడు. వృత్తి వీరుల తల్లులు పులకిస్తున్నప్పుడు వారి కన్నీటి బొట్టులో స్టాలిన్ వున్నాడు! సైనిక కార్యాలయములలో ఆయన నివాసం కాదు! సామాన్య సైనికుల హృదయాలలో ఆయన నివాసం!

ఎంత రుణపడ్డాం మనం!

నా చిన్నతనంతా మాస్కోలోనే గడిచింది. చిన్నవాడనయి వుండగా ఈ మాస్కో వీధులలో తిరిగేవాడిని. ఇప్పుడు దీనిని చూసి, ఈ నగరంలోనే, నేను పెరిగానని నమ్మలేకపోతున్నాను. ఈ లెనిన్‌గ్రాడ్ వీధులపూర్వం ఎలా వుండేవి! చిన్న చిన్న పూరిగుడిసెలముందు చింపిరి తలలతో ఆడవాళ్లు; పిల్లలు! మురికిన ఈగలతో గుడారాలు! డిటెయోనోగమలిన్ పార్కు; పెర్వ్‌స్కోక్ పార్కు! (మిగతా 6 వ పేజీలో)

చిన్నకథ

కౌలుదారు

అ. పూర్ణచంద్రరావు

కౌలుదారు జీవితం నిస్సహాయ నిరాశల మిళితం. సంవత్సరం పొడుగునా రాయనక రప్పనక, పురుగూ పుట్రల్ని లెఖ్ఖచేయక, ఎండా వానల్ను ఖాతరు చేయకుండా రత్నాన్ని చెమట బిందువులుగాచిందించే బక్క రైతు అనుభవించేది ఆకలి, ఆవేదన, అంగుకే అసలు పుట్టింది, కాని రేపటినుంచే అతని జీతం సమజాలికి తలలరువు!

నిజంగా చౌదరిగారు తలకు మించిన బరువునే నెత్తినేసు కున్నాడనొచ్చు! జతెడ్డాలండిలేని ఆసామి ఆరు ఎకరాలు మాగాణీ కౌలుకు తీసుకున్నాడు. చేతికి అక్కరకొచ్చిన కొడుకు సహాయంతో కష్టపడదాం, ఇచ్చిన ఫలసాయంతో? అప్పుడే ప్రశ్న ఎదురయింది. జీవన్మరణసమస్యఅదే..!

ఇంటు భూమిలేదు. ముగ్గురు ఆడపిల్లల పెళ్ళిళ్ళు చేయాలి. ఇంకా ఇద్దరుంటారు. చిట్టిగాడిని హైస్కూల్‌కు మాన్పించి నౌకరు పెట్టాలా.. ఈ మూడు నెలలూ ఎలాగో నెట్టుకుగావాలా? ఆ ఆరెకరాలమీద మిగిలేపంటతోనే కనీసం యీ సంవత్సరం ఇద్దరి కన్నా మూడుముళ్ళూ పడేయాలి. మళ్ళీ పంటలొచ్చేవరకుజీవనానికి . ?

పోనీ కిట్నంలేకుండా పెళ్ళిచేయకూడదూ...? చేసుకునే మనుష్యులేరి! ముఖ్యముగా పెద్ద పిల్లకు అయిదు సంవత్సరాల క్రితం చేయవల్సిన పెండ్లిది. ఇరుగు పొరుగుల ఈ